క్లుప్తంగా

పౌర్ణమి వేడుకలు

హన్మకొండ: ది బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హనుమకొండ అంబేడ్కర్ కూడలిలోని బుద్ధ విగ్రహం వద్ద పౌర్ణమి దినోత్సవాన్ని గురువారం జరుపుకున్నారు. బుద్ధిస్టులు, అంబేడ్కర్ వాదులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వచ్చే నెలలో బౌద్ధ జయంతిని, బుద్ధ పౌర్ణమిని వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేడ్కర్, జిల్లా ప్రతినిధి మిద్దెపాక ఎల్లయ్య, సలహాదారుడు రౌతు రమేష్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు, అంబేడ్కర్‌వాదులు ఏనుట్ల రవీందర్, రవీందర్, చిట్యాల బాబు, జగపతి, సాంబన్న, మంత్రి సాహిత్య, మంత్రి బాలరాజు, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

సునీతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం పరిశోధకురాలు సీహెచ్.సునీతకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫ్రమ్ బెంజిమిడాజోల్ మోలెటీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి సునీతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ బ్రహ్మేశ్వరి పర్యవేక్షణలో సునీత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

300మందిని తరలించాలి

వరంగల్ రూరల్: ఈ నెల 14న హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేడ్కర్ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుంచి 300మందిని తరలించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)శ్రీవత్స కోట, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, జిల్లా అధికారులతో పాల్గొన్నారు.వీసీలో డీఆర్‌డీఓ సంపత్‌రావు, ఆర్డీఓలు మహేందర్ జీ, శ్రీనివాస్, డీపీఓ కె.కల్పన, జిల్లా పశు,సంవర్థకశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



కాజీపేట అర్బన్: ఇటీవల మృతి చెందిన ఆటో డ్రైవర్ జి.బద్రీ కుటుంబ సభ్యులకు డెత్‌ఫండ్‌ను హంటర్‌రోడ్డు న్యూశాయంపేటలోని శ్రీరాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. సభ్యత్వం గల ఆటో డ్రైవర్ మృతి చెందితే బాధిత కుటుంబానికి రూ.30వేలు అందజేస్తున్నట్లు సాంబమూర్తి తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గండ్రతి రాజు, కోశాధికారి భాస్కర్, సంజీవ, లక్ష్మణ్, సారయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ



మడికొండ: రంజాన్‌మాసం సందర్భంగా మడికొండ గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద ముస్లిం కుటుంబాలకు మడికొండ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ నెలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. గతంలోనూ క్రిస్మస్, సంక్రాంతి పండుగల సందర్భంగా పేదలకు ఆయన నిత్యావసరాలను పంపిణీ చేశారు.

ఆయుర్వేద ఆస్పత్రిలో స్వచ్ఛభారత్



కాశిబుగ్గ: వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనచారి ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది, 50 మంది వైద్య విద్యార్థులు కలిసి ఆస్పత్రితోపాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ గణేశ్వర్‌రెడ్డి, ఓఎస్‌డీ డాక్టర్ శ్రీధర్, వైద్యులు దుర్గాబాయి, జ్ఞానేశ్వర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేష్, మైదం రాజు, ప్రభాకర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

నేడు నవల ఆవిష్కరణ

విద్యారణ్యపురి: ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సలీం రచించిన రెండు ఆకాశాల మధ్య నవల ఆవిష్కరణ సభ ఈనెల 7న సాయంత్రం 5గంటలకు హనుమకొండలోని డాక్టర్ అంపశయ్య నవీన్ రెసిడెన్సీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మిత్రమండలి కన్వీనర్, ప్రముఖ కవి వీఆర్.విద్యార్థి గురువారం తెలిపారు.

మహిళలకు అండగా సఖి కేంద్రం



వరంగల్ క్రైం: మాట్లాడుతున్న సఖి ప్రతినిధి

హన్మకొండ: బాధిత మహిళలు, బాలికలు సఖి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ ఎ.శ్రీదేవి, కేసు వర్కర్ వి.వినీల సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనస్పర్థలతో విడిపోయే భార్యాభర్తలను కలుపడానికి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఆడపిల్ల వద్దని అకారణంగా గర్భవిచ్ఛిత్తి చేసుకోవాలని, ఇతర వేధింపుల బారిన పడి మానసికంగా కృంగిపోయే మహిళలు, బాలికలకు రక్షణ కల్పించేందుకు సఖి వన్ స్టాప్ కేంద్రం కృషి చేస్తోందని వివరించారు. సమస్యలపై సహాయం కోసం సఖి కేంద్రానికి వచ్చిన మహిళలకు ఉచితంగా కౌన్సెలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి వంటివి కల్పిస్తామని అన్నారు. ఆపద సమయంలో 0870 – 2452112, టోల్ ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో హనుమకొండ సీడీపీఓ మధురిమ, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, వనజ, కవిత, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

వరంగల్ క్రైం: సమాజం నుంచి ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని హనుమకొండ సఖి వన్‌స్టాప్ కేంద్రం ప్రతినిధి వి.వినీల సూచించారు.గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విడిపోయే భార్యభర్తలను కౌన్సెలింగ్ చేసి ఒకటి చేయడం, లైంగిక వేధింపులకు గురయ్యే మహిళలు, ఆడపిల్లలకు రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలకు సమస్యలు ఎదురైనప్పుడు సఖి కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. కౌన్సెలింగ్‌తో పాటు పోలీసు, న్యాయ, వైద్య సహాయం అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం లీగల్ కౌన్సెలర్ ఎ.శ్రీదేవి, సీడీపీఓ మధురిమ, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, వనజ, కవిత పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్, శిల్పారామం ఏర్పాటుకు కృషి చేయాలి



వినతిపత్రం అందిస్తున్న సీనియర్ సిటిజన్స్

హన్మకొండ: జిల్లాకు మంజూరైన సైనిక్ స్కూల్‌ను ప్రారంభించాలని, శిల్పారామం ఏర్పాటుకు కృషి చేయాలని ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి హనుమకొండ కనుకదుర్గ కాలనీలోని ఆయన స్వగృహంలో రెండు సంఘాల బాధ్యులు గురువారం వినతిపత్రం అందించారు. పూర్వ వరంగల్ జిల్లాకు 2014లో మంజూరు అయినా ఇప్పటి వరకు ప్రారంభానికి 'సైనిక పాఠశాల' నోచుకోలేదని, శిల్పారామం ఏర్పాటుకు నిధులు మంజూరైనా ఏర్పాటుకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేదని తెలిపారు. హనుమకొండలోని రీజినల్ సైన్స్ సెంటర్ పూర్తిస్థాయిలో నడవడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షుడు దామోదర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బేబక్క ఆశయ సాధనకు పోరాటం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకురాలు బేబక్క ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై సమష్టి పోరాటాలు చేద్దామని పీడీఎస్ పూర్వ జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు, తీగల జీవన్‌గౌడ్ సూచించారు. ఈమేరకు ఖిలా వరంగల్ పడమర కోటలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఆరెల్లి కృష్ణ, బాలరాజు అధ్యక్షతన బేబక్క సంతాప సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా బేబక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, విజయ్‌పాల్, గండ్రాతి హరిబాబు, మైదం పాణి, బెల్లంకొండ రమేష్, రాజేందర్, మైదం సంజీవ, అక్బర్, మోహన్, కుమారస్వామి పాల్గొన్నారు.

మానవ సేవే 'లోడి సంస్థ' ధ్యేయం



పౌష్టికాహారం అందిస్తున్న విజయపాల్‌రెడ్డి

కాజీపేట రూరల్: మానవ సేవయే మాధవ సేవ అనే దృక్పథంతో లోడి సాంఘిక సేవా సంస్థ పని చేస్తోందని లోడి డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమానగర్‌లోని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రాంగణంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సీఎల్‌హెచ్‌ఏ సీఏఏ ఆస్ట్రేలియా, సీహెచ్‌ఏఐ సికింద్రాబాద్ సహకారంతో 161మందికి పౌష్టికాహారాన్ని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు 10రకాలతో కూడిన పౌష్టికాహారం, దుస్తులను పంపిణీ చేసి అందరికి భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారికి రవాణా ఖర్చుల నిమిత్తం రూ.500 నగదు, తీవ్ర అనారోగ్యంతో ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికి మందులు కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి



జెండా ఆవిష్కరించిన చైతన్యానంద స్వామిజీ

ఖిలా వరంగల్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్వామి చైతన్య నందస్వామిజీ గుర్తుచేశారు. హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రంగశాయిపేట మహంకాళి దేవాలయం నుంచి ప్రారంభం కానున్న హనుమాన్ శోభాయాత్రకు స్వామి వరంగల్ అండర్ బ్రిడ్జి ఫోర్ట్‌రోడ్డు మీదుగా రంగశాయిపేట మహంకాళి దేవాలయానికి బయలుదేరారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డు వై ఆకారం జంక్షన్‌లో దేవేందర్, అచ్చ వినోద్‌కుమార్, రాజేష్ ఉపాధ్యాయ సంయుక్త ఆధ్వర్యంలో హిందూ గద్దెను ఏర్పాటు చేయగా, స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమతో కలిసి జెండాను స్వామిజీ ఆవిష్కరించి మాట్లాడారు.

కార్యకర్తల త్యాగఫలితమే పార్టీ అభివృద్ధి



లేబర్‌కాలనీలో జెండా ఎగురవేస్తున్న ప్రదీప్‌రావు

ఖిలా వరంగల్: అనేక మంది కార్యకర్తలు, పార్టీ శ్రేణుల త్యాగ ఫలితంగానే బీజేపీ అభివృద్ధి చెందిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, అర్బన్ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. బీజేపీ ఆవిర్భావం సందర్భంగా వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు డివిజన్లలో వేర్వేరుగా పార్టీ జెండాను గురువారం ఆవిష్కరించారు. యోగానంద్, చిన్నారావు, ప్రసాద్, రవీందర్, శ్రీనివాస్, దీన్‌దయాళ్, బైరిశ్యాం, జనార్దన్ పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

కాశిబుగ్గ: 18వ డివిజన్ లేబర్‌కాలనీలో బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, 19వ డివిజన్ గాంధీనగర్‌లో బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మంతెన అమరీష్ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లి విజయ్, సత్యనారాయణ, మంతెన విజయశ్రీ, మెరుగు ప్రకాష్, ఓం ప్రకాష్ కోలారియా, రాఘవాచారి, మామిడాల సతీష్, మార్టిన్ లూథర్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని హసన్‌పర్తి మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గురుమూర్తి శివకుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, నాయకులు శేఖర్, కుమార్, తిరుపతి, అమీర్, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

'వడుప్సా' వరంగల్ జోన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

దేశాయిపేట: వడుప్సా వరంగల్ జోన్ నూతన అధ్యక్షుడు బొల్లం కనకయ్య అధ్యక్షతన పైడిపల్లిలోని ప్రైవేటు పాఠశాలలో వరంగల్ జోన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం జరిగింది. నిసా జాతీయ ఉపాధ్యక్షుడు పరంజ్యోతి విశిష్ట అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. వడుప్సా వరంగల్ ప్రధాన కార్యదర్శిగా జన్ను విలియమ్స్, కోశాధికారిగా కూరపాటి మోహన్ ముఖ్య సలహాదారులుగా ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, ఉపాధ్యక్షులుగా కాంతికుమార్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ నసీరుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉస్మాన్ ఆఫీ, మహమ్మద్ ఉస్మాన్ అలీ, అకాడమిక్ కన్వీనర్‌గా నందాల చందర్‌బాబు, ప్రొఫెషనల్ కన్వీనర్‌గా రంగు మాధవి, స్పోర్ట్స్, కల్చరల్ కన్వీనర్‌గా మహమ్మద్ ఖలీల్, సోషల్, లీగల్ కన్వీనర్‌గా బత్తిని సురేందర్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర్‌రెడ్డి, అశోక్, సమీర్, వెంకటేశ్వర్లు, మహమ్మద్ ఇనాయత్ర, రాజేందర్, సురేష్, సునీత ప్రమాణ స్వీకారం చేశారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు నేషనల్ జిమ్ క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

హసన్‌పర్తి: రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భీమారంలోని కమల్ నేషనల్ జిమ్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల హనుమకొండలో జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కమల్ నేషనల్ జిమ్‌కు చెందిన గుండవేణి శృతి, మోటం త్రిష, కత్తుల రోహన్, బోడ విశాల్, జెర్రిపోతుల మహేష్, కుమ్మరి తరుణ్, మోరిలే నితిన్ పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోచ్ సంగాల కమల్ వివరించారు. ఈనెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను జిమ్ నిర్వాహకులు గురువారం అభినందించారు.

నేరాల అదుపులో విద్యార్థుల పాత్ర కీలకం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విద్యార్థినులు

హన్మకొండ: నేరాలు, అఘాయిత్యాలు అదుపు చేయడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ షీటీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కంచి విద్యాసాగర్ సూచించారు. సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థినులపై జరుగుతున్న అఘాయిత్యాలపై హనుమకొండ నక్కలగుట్టలోని కాకతీయ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆపద సమయంలో పోలీసు కమిషనర్ వాట్సప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నంబర్ 8712685142, ఎస్సై వాట్సప్ నంబర్ 8712685270లలో ఫిర్యాదు చేయాలని చెప్పారు. అనంతరం షీటీమ్ వాల్‌పోస్టర్లు విద్యార్థినులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంచందర్, షీటీమ్ కానిస్టేబుల్ వంశీకృష్ణ, భరోసా టీమ్ సభ్యులు రజిత, నవ్య, సాగరిక, నీరజ, అధ్యాపకులు సంతోష్ బాబు, అరుణ, పద్మావతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కదిలిన గోవిందాద్రుడి రథచక్రాలు



రథోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బండా ప్రకాశ్, గుండు సుధారాణి

వరంగల్ చౌరస్తా: బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథంపై గోవిందరాజ స్వామి కొలువుదీరి నగర పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఎదురేగి స్వామి వారికి మంగళ హారతులు పట్టారు. పెద్ద రథోత్సవ కార్యక్రమాన్ని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. మూడు రోజుల పాటు పురవీధుల్లో ఊరేగింపు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసాస్వామి, రథసారథులు చింతాకుల సునీల్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, స్థానిక పెద్దలు ఆది నారాయణ, అర్చకులు వేణు స్వామి, జగన్నాథం, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, పులి రజనీకాంత్, అర్చకులతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



ర్యాలీని ప్రారంభించిన కార్పొరేటర్లు

కాజీపేట: ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమిడి తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు కాజీపేటలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. సోమిడి, తిలక్‌నగర్, న్యూ సోమిడి, విష్ణుపురి తదితరకాలనీల మీదుగా కాజీపేట చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యం కోసం పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై విద్యార్థులు నృత్య రూపకం ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, దోమ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి



ఎంజీఎం: ఉద్యోగులు తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాలని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. నూతనంగా ఎన్నికైన నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు గురువారం సూపరింటెండెంట్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రమీలావతి, కార్యదర్శి తిరుమలాదేవి, కోశాధికారి జయసుధ, సుభద్ర, సుధామణి, జ్యోతి, వంశీధర్ బాబు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరల పెంపుతో ఇబ్బందులు

కాశిబుగ్గ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల విమర్శించారు. శివనగర్, ఏసీరెడ్డినగర్‌లలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి గురువారం సభ్యత్వాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరల భారం మోయలేక పేదలు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు రాధక్క, సరోజన, రాజేశ్వరి, ఉదయశ్రీ, అనూష, భాగ్యక్క, మణమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

కాశిబుగ్గ: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆలయంలోని అభయాంజనేయస్వామికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తమలపాకులు, వడమాలల దండలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మూడున్నర గంటలు పాటు 41 సార్లు నిర్విరామంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, వైకుంఠం, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గామాత దేవాలయంలో పూజలు

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీలోని కనకదుర్గామాత దేవాలయంలో మహిళలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరం మొదటి పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు అమ్మవారికి ఓడ బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్, అర్చకులు గంప శ్రవణ్‌కుమార్, సోమ రాధిక, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు

కాజీపేట: హనుమాన్ విజయోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ఆవరణలోని అభయాంజనేయ స్వామికి గురువారం ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులతో కలిసి ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50మంది భక్తులకు మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు గురుస్వాములు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

హసన్‌పర్తి: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హనుమాన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధుల్లో సాగింది. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు పావుశెట్టి శ్రీధర్, గొరిశెట్టి కృష్ణమూర్తి, వల్లాల శ్రీకాంత్, ఇమ్మడి రాజేందర్, రాకేష్, కిరణ్ పాల్గొన్నారు.

పాస్టర్ హఠాన్మరణం

కాశిబుగ్గ: నగరంలోని గొర్రెకుంట క్రాస్‌రోడ్డు సమీపంలోని మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ జి.రవికుమార్ (57) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. బుధవారం రాత్రి ఛాతిలో నొప్పి వస్తోందని చెప్పడంతో కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పాస్టర్ మృతికి ఎమ్మెల్యే నరేందర్, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు రవికుమార్, తదితరులు సంతాపం తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఖిలా వరంగల్: వివాహం కాదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తల్లి బొల్లం చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ గురువారం తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విద్యారణ్యపురి: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ప్రతీ నెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, నూతన పీఆర్‌సీ కమిటీని ఏర్పాటు చేయాలని టీపీయూఎస్ హనుమకొండ జిల్లా శాఖ ప్రతినిధులు కోరారు. ఈమేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు గురువారం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆముదాల దాత మహర్షి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని వీరస్వామిగౌడ్, జిల్లా బాధ్యులు పృథ్వీరాజ్, శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, రాంభూపాల్, మనోజ్, సంతోష్, సామల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాశోజీ సెంటర్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీవాత్స కోట(రెవెన్యూ)కు శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు వెంకట రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, నాయకులు పి.బాలాజీ రావు, ఎ.దాత మహర్షి, వీరస్వామి, సంపత్, మనోజ్, రాంభూపాల్, రమేష్ ఉన్నారు.

టీచర్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదు

విద్యారణ్యపురి: కమలాపూర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో టెన్త్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వర్తించగా, హిందీ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యురాలిగా చేస్తూ సబియా మదావత్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం సరికాదని టీపీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెచంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్విజిలేటర్‌గా తన విధుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో అదును చూసి ఓ బాలుడు చెట్టుపైకి ఎక్కి హిందీ ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసుకోవటం ద్వారా లీకేజీ, కాపీయింగ్ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని తెలిపారు. పరీక్షకేంద్రం వద్ద 144 సెక్షన్ విధింపు ఉంటుందని, అలాంటప్పుడు అది భద్రతాపరమైన లోపమేనని పేర్కొన్నారు. గతంలో ఇన్విజిలేటర్లు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆ పరీక్షల విధుల నుంచి తొలగించే వారని లేదా సస్పెండ్ చేసేవారని గుర్తుచేశారు. ఇలా ఏకంగా ఉద్యోగం నుంచి తొలగించడం మాత్రం శోచనీయమని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచించి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆమెను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని మన్నె చంద్రయ్య సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మడికొండ: మడికొండ గ్రామానికి చెందిన మనీలాకు రూ.3.50 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు (ఎల్‌ఓసీ)ను ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, అనిల్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.